


క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 14-04-2026

## ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలపై
# బీఆర్ఎస్ ఆగ్రహం



- మాణిక్ యాదవ్ కార్యాలయం కూల్చివేతపై నిరసన
- 1954 నుంచి మాణిక్ యాదవ్ సొంత భూమి: ఆదర్శ్ రెడ్డి
- నోటీసులు లేకుండా కూల్చివేతలు అన్యాయం
- సుప్రీంకోర్టు మార్గదర్శకాల ఉల్లంఘన ఆరోపణలు
- బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకున్న చర్యలు
- కార్ ధ్వంసం, RO ప్లాంట్ కూల్చివేతపై ఖండన
- ద్వంద్వ వైఖరి చూపుతున్న ప్రభుత్వం
- కిరాయిదారులకు అవకాశం ఇవ్వకపోవడంపై ఆవేదన
- రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం
- చట్టబద్ధంగా భూములను గుర్తించాలని డిమాండ్

06



## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్ ఏప్రిల్ 14 (క్రైమ్ మిర్రర్)**

రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూర్‌లోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూర్‌కు 400 కుట్టు మిషన్లు కేటాయించి శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలకు రుణ సదుపాయాలు కల్పిస్తూ వివిధ వ్యాపార రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్‌ల తయారీలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పనిలో నాణ్యత పాటించాలని అన్నారు.మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా వేల కోట్ల రూపాయల రుణ సదుపాయాలు కల్పించి మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు.

10



## బోయగుబ్బలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**

చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామ పంచాయితీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగులగడ్డ స్వామి, ఉప సర్పంచ్ బొమ్మగోని లింగస్వామి, వార్డు సభ్యులు, కార్యదర్శి వైష్ణవి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి/చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాలతోనే దేశానికి భద్రత: మీనంపల్లి కిషన్ రావు

- విద్యతోనే సమానత్వ సమాజ నిర్మాణం
- అంబేద్కర్ ఆశయాలే యువతకు దిశానిర్దేశం
- సామాజిక చైతన్యం—దేశ భద్రతకు బలమైన పునాది
- చదువు, ఉద్యమాలతోనే బహుజన అభ్యున్నతి
- యువతలో క్రమశిక్షణ—విజయానికి కీలకం
- పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు విస్తరించాలి
- మొబైల్ వ్యసనానికి దూరంగా విద్యపై దృష్టి అవసరం
- విద్య ద్వారానే ఆర్థిక స్వావలంబన సాధ్యం
- విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బలమైన పునాది
- రిజర్వేషన్లపై అవగాహన సమాజానికి అవసరం
- తప్పుడు ప్రచారంపై యువత అప్రమత్తంగా ఉండాలి
- ముచ్చర్ల సభలో సీనియర్ జర్నలిస్టు ముక్కగల్ల యాదన్న



08

# పటాన్‌చెరులో ఘనంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14:** పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మెయిన్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు భారతీనగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ ఈఎస్ఐ రోడ్, మ్యాక్ సొసైటీ కాలనీలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం డా.బిఆర్ అంబేద్కర్ సేవలు అమూల్యమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించిందని, అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విగ్రహాన్ని మూసివేసి ఉంచడం బాధాకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, నరసింహ,



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, భాస్కర్ ముదిరాజ్, అప్పల భాస్కర్, రాములు, శ్రీకాంత్ రెడ్డి, ఐలేష్ యాదవ్, సురేందర్, సంపత్ గౌడ్, విఠల్ రెడ్డి, రమేష్, వెంకట్ రెడ్డి, జాకిర్, నరేష్, మైనారిటీ నాయకులు అజీముద్దీన్, కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దుర్గాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు కళ్యాణి గారు, సభ్యులు సుజాత, నిర్మల, జ్యోతి గారు, మ్యాక్ సొసైటీ డైరెక్టర్లు సలీం, నందగోపాల్, రామారావు, దుర్గారెడ్డి గారు పాల్గొన్నారు. ఇంకా స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.




# చౌటుప్పల్ కోర్టులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్,ఏప్రిల్ 14,క్రైమ్ మిర్రర్ :** భారత రాజ్యాంగ ఫలాలను అందరికీ అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బారాసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ కోర్టు బార అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్ తోటి న్యాయవాదులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగపలాలు దేశంలోని అన్ని వర్గాలకు అందే విధంగా చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని తెలిపారు. అంబేద్కర్ అందరూ వాడని కొందరి వాడిగా చూడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల బిక్షమయ్య, సహాయ కార్యదర్శి మక్తల నరసింహ, స్పోర్ట్స్అండ్ కల్చర్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, లేడీ రిప్రజెంటేటివ్ నకిరేకంటి జ్యోతి,కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూంపాషా, మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి,తడక మోహన్,ఎనమల్లె నాగరాజు, జల్లా రమేష్ కానుగు, వెంకటయ్య, జక్కర్తి శేఖర్, రీక్కలసుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కట్టెల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆలోచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్, బడంగ్ పేట్ డివిజన్ లలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యతపై అంబేద్కర్ చూపిన దారిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, బలహీన వర్గాల అభివృద్ధి ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఉండాలని అన్నారు. మహాత్మా గాంధీ, డా.బి ఆర్ అంబేద్కర్ ఇరువురు స్వతంత్రం, రాజ్యాంగాలకు రెండు కళ్ల లాంటి వారని అన్నారు. యువత చదువు ద్వారా ఎదిగి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, గొరిగే శ్రీశైలం, నిరుడు శ్రీరాములు, కొప్పుల రాజు, పగడాల ఉమేష్, గిరికటి కృష్ణంరాజు గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, సంరెడ్డి మహిపాల్ రెడ్డి, పెద్దబావి బాబు, ఇక్కె శ్రీను, నయన చారి, మనోహర్, గిరి ముదిరాజ్, అనురాధ, అమృత నాయుడు, అరుణ జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సామాజిక సంస్కరణలు దేశాభివృద్ధికి మూల స్తంభాలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు 57వ డివిజన్ నాదర్గుల్ పరిధిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా బడంగ్ పేట్ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా, ఏఐసీసీ- విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి వినాయక హిల్స్ కాలనీ, అల్మాస్ గూడ, గుర్రంగూడ మరియు నాదర్ గుల్ ప్రాంతాల్లోని అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రత్యేకంగా పాల్గొని, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 135 ఏళ్ల క్రితం జన్మించిన అంబేద్కర్ సామాజిక సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి మూలస్తంభాలని, కులం, మతం, వర్గం అనే భేదం లేకుండా ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవం ప్రసాదించిన నవ భారత నిర్మాత అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, రాజ్యాంగబద్ధంగా ఆయన కల్పించిన హక్కులు సమాజంలో గొప్ప మార్పును తెచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకల్లో ట్రాన్స్ జెండర్స్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజకీయ నాయకులతో పాటు వివిధ వర్గాల ప్రజలు, ట్రాన్స్ జెండర్స్ సామాజిక వర్గం కూడా చురుగ్గా పాల్గొని, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సామాజిక సమానత్వం కోసం జరిగిన వేడుకల్లో ట్రాన్స్ జెండర్లతో పాటు ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక అసమానతలను రూపుమాపి, సమానత్వం కోసం కృషి చేస్తామని ఈ వేడుకల్లో పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు.



# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యం

**ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను, చింతపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ దూది రాజు మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావని, సమాజంలోని అసమానతలను తొలగించి, అందరికీ సమాన హక్కులు కల్పించిన, మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం ప్రజా రక్షణే ధ్యేయంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా, నాంపల్లి సర్కిల్ పరిధిలోని చింతపల్లి మండలం పరిధిలోని పోలేపల్లి, కుర్మేడ్, నర్సర్లపల్లి, నాంపల్లి మండలాల్లోని ప్రమాదకరమైన మలుపులు, బ్లాక్ స్పాట్‌లను గుర్తించి అక్కడ ట్రాఫిక్ పోలీస్ కటౌట్‌లతో కూడిన, ప్రత్యేక సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు, స్థానిక ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై ఆయన అవగాహన కల్పించారు. రహదారి నిబంధనలు పాటించడం కేవలం చట్టం కోసం కాదని, ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణ కోసమని గుర్తు చేశారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యల వల్ల, అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని కోరారు. ప్రజల బాధ్యతాయుత ప్రవర్తన వల్లనే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని వివరిస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడకూడదని, కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, క్షేమంగా ఇంటికి చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్ఐ ముత్యాల రాంమూర్తి ఉన్నారు..



## పుల్లాయిగూడెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్**

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమానత్వం,న్యాయం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉప సర్పంచ్ తండ రమేష్, వార్డు సభ్యులు సత్తయ్య,సుహాసిని,పుష్పమ్మ, గ్రామస్తులు పుట్ట నర్సిరెడ్డి,శంకర్ రెడ్డి,విష్ణు,యాదగిరి,శంకర్ రెడ్డి, సోమిరెడ్డి,నవీన్, రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి సందర్భంగా సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని,ఆ తర్వాత బస్ స్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఎస్సి కాలనీలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి,సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్. చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి,భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు.ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి.సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిది.“విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి” అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకం. ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా కృషి కొనసాగుతోంది. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి.చివరగా మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలి అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.





## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి

**సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలు అజరామరమని, ఆయన చూపిన దిశానిర్దేశం వల్లే నేడు దేశం చట్టబద్ధంగా, క్రమశిక్షణతో నడుస్తోందని యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ కొనియాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని, గ్రామంలోని అంబేద్కర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన, ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దళిత అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అంబేద్కర్ పడిన తపన, చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే, నేడు ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ లభిస్తున్నాయని పేర్కొన్నారు. కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా, మహిళా సాధికారతకు, కార్మిక హక్కులకు ఆయన వేసిన పునాదులు, దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయని, చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని అంబేద్కర్ నమ్మారని ఆయన గుర్తు చేశారు. విజ్ఞానమే ఆయుధంగా ప్రపంచ మేధావిగా ఎదిగిన, అంబేద్కర్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని, ఆయన ఆశయాలను ఊరూరా చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొని నినాదాలు చేస్తూ, ఆయన ఆశయ సాధనలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న సర్పంచ్ వల్లంల.

**సంతోష్ యాదవ్ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ఎండలు మండిపోతున్న ప్రస్తుత వేసవి కాలంలో, ప్రజలు ఎదుర్కొంటున్న దాహార్తిని ముందుగానే గుర్తించి, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే సర్పంచ్ వల్లంల, బాటసారులు, గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించి, తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ వేసవి ఎండల్లో అల్లాడిపోయే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఈ చలివేంద్రం ఒక వరప్రసాదమని, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించే సర్పంచ్ సంతోష్ యాదవ్, చొరవ నిజంగా కొనియాడదగినదని గ్రామస్తులు కృతజ్ఞతాపూర్వకంగా కొనియాడుతున్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి, ఆయన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రజా ప్రతినిధులు ప్రజల ప్రాథమిక అవసరాల పట్ల, ఇంతటి బాధ్యతతో వ్యవహరించడం స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలపై కృతజ్ఞతలు తెలియజేశారు.





# కూరెళ్లలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు

**కార్యక్రమం అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మినారాయణ**

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.అనంతరం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించిన ఆత్మకూరు(ఎం)ఎస్సై. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ అనుమంతుల రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పెండ్యాల విగ్నేష్, ఆత్మకూరు(ఎం)ఎస్సై లక్ష్మీనారాయణ,బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సిపిఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు,వార్డు మెంబర్లు కడెం నాగమణి ఆనంద్, కన్నబోయిన అంజయ్య, వడ్లకొండ ధనలక్ష్మి నరసింహా, తుమ్మలగూడెం యాదయ్య,భాష బోయిన లింగం,బిఆర్ఎస్ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ ఎరకల స్వామి,గడ్డం అశోక్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని మత్స్యగిరి, సిపిఐ గ్రామ కార్యదర్శి సోమనబోయిన నరసింహా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఆత్మకూరు(ఎం)గ్రామ ఉప సర్పంచ్ మజ్జిక నరేష్, అఖిలపక్ష నాయకులు బొట్టు అబ్బయ్య,మోతే యాదిరెడ్డి, సుధగాని శ్రీహరి గౌడ్,భాష బోయిన రాములు,గడ్డం నరేష్, మోతే నందా రెడ్డి, జిట్ట నాగరాజు, నార్కట్పల్లి నవీన్,కూరెళ్ల మణికుమార్, కప్పల బాలరాజు, నార్కట్పల్లి మచ్చగిరి, నార్కట్పల్లి ఐలయ్య,నిమ్మల రవి, నార్కట్పల్లి యాదయ్య,కడెం నవీన్,కంబాల పెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన కుమ్మరి సంఘం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయ సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని కుమ్మరి సంఘం ఆలేరు మండలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి పునాది రాళ్లుగా నిలిచాయని తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతి, సమాన అవకాశాలు కల్పించడంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, మీడియా విభాగం అధ్యక్షులు గంగాధరి శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, నాయకులు కొరుటూరి నరసింహులు, కొరటూరి బాల్ రాజ్, గంగాధరి సత్తయ్య, కొరుటూరి సిద్ధులు, గంగాధరి సాయికిరణ్, తరిగొప్పుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పియస్, ఎంఎస్పీ , బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత మహనీయ బాబా సాహెబ్ డా.,బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

**అసమానతలు, దురహంకారంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్**

**ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఎమ్మార్పియస్, ఎమ్మెస్పీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహనీయ బాబా సాహెబ్ డా.,, బీ ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో సొంతం కాదు.ఆయన అందరివాడు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు. వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు విధులను కూడా సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎవరెవరికీ ఎంత రిజర్వేషన్ల ఉండాలి ఎంత వేతనాలు తీసుకోవాలో, సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా వివరించారని 'బాబాసాహెబ్'గా ప్రసిద్ధి పొందిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన జీవితంలో ప్రముఖ ఘట్టం. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వంతంత్ర భారత తొలి న్యాయ మంత్రి, జాతీయోద్యమంలో తొలి దళిత నేత, వృత్తి రీత్యా లాయరు, బౌద్ధుడు, తత్వవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు, ప్రసంగికుడు, రచయిత, అర్థికవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త ఇలా ఆ మహనీయుడి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.బాల్యంలో అడుగడుగునా ఛీత్కారాలు, అవమానాలకు గురయి పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషి, స్వీయప్రతిభతో ఎదిగి స్వతంత్ర భారత తొలి కేంద్ర మంత్రి పదవిని అలంకరించే స్థాయికి చేరుకున్నారు అని తన జీవితాంతం అణగారిన వర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారికతకు అంబేద్కర్ పాటుపడ్డారు. కొలంబియా వర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో గౌరవ డాక్టరేట్లు, అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు. విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయవాదిగా పలు పాత్రలు పోషించారు. తరువాత జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వాతంత్రం సిద్ధించిన తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు.



రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు. అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి బాబాసాహెబ్ అందించిన భావనతో ఆర్బీఐ ఏర్పాటయ్యిందని జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు. తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేద్కర్ బౌద్ధుడిగా మారారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ నిప్పు కణికలా జ్వలిస్తూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన అని అటువంటి మహోన్నత వ్యక్తి జయంతి రోజున ఆయనను స్మరించుకోవడం ప్రతి ప్రజాస్వామిక వాది భాధ్యత అని అన్నారు.ఆ మహనీయుడు కలలు గన్న సమ సమాజ స్థాపనకు యస్సి, యస్ టీ, బీసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ, బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, వివిధ సంఘాల పార్టీల నాయకులు గజరాజు కాశీనాథ్, దయ్యాల కుమార స్వామి, ఎలాగందుల మహేష్, కొండపల్లి సాంబా, బోడ స్వామి ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,మండల నాయకులు కానుకుంట్ల మహేష్ మాదిగ, కానుకుంట్ల నవీన్ మాదిగ, గట్టు యాదగిరిమాదిగ,వరికుప్పల కృష్ణ,రాంపల్లి ప్రదీప్,పల్సం నర్సింహ్మా గౌడ్,చామకురా ఉపేందర్ ముదిరాజ్,పైళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురలీదర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు గణ నివాళ్లు అర్పించినారు. బిజెపి ఆత్మకూరు(ఎం)మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురలీధర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం అనే మూడు స్తంభాలపై నిలిచిన భారతదేశానికి ఆయన చూపిన మార్గం శాశ్వతం.అణగారిన వర్గాలకు హక్కులు,గౌరవం తీసుకురావడంలో అంబేద్కర్ పోరాటం అపూర్వం.శిక్షణ పొందండి,సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటికీ యువతకు మార్గదర్శకం.ప్రతి పౌరుడు సమాన అవకాశాలు పొందాలి అన్నది ఆయన కల అదే మా సంకల్పం.సామాజిక న్యాయం సాధించడమే నిజమైన అభివృద్ధి అని అంబేద్కర్ నిరూపించారు. సబ్కా సాథ్,సబ్కా వికాస్,సబ్కా విశ్వాస్" అనే భావనలో అంబేద్కర్ ఆలోచనలు ప్రతిఫలిస్తాయి.రాజ్యాంగ



విలువలను కాపాడుతూ, బలమైన భారత నిర్మాణం వైపు ముందుకు సాగుదాం.యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే దేశం మరింత శక్తివంతమవుతుంది. అంబేద్కర్ ఆశయాలతో సమానత్వభరిత,అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,స్థానిక ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,టౌన్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, శివలింగం కోరే లక్ష్మణ్, గోరుపెల్లి మల్లారెడ్డి,సూర్య,ఎలగందుల దేవదాసు,ఎలగందుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో యువజన మండలి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, సర్పంచ్ బీసు ధనలక్ష్మి, చందర్ గౌడ్, రంగ శ్రీను,యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, తవిటి వెంకన్న, కొంగరి పరుషరాములు, ఉగ్గె నరేష్, దిగోజు రమేష్ చారి, బండ సురేష్, పెరబోయిన మధు, పంజాల రాజు, ఎండీ యూనుస్, లోడి మణికంఠ, లోడి ప్రదీప్, మరాఠీ దుర్గరాజు, ఎలగందుల మణి, కోరే ప్రశాంత్ వార్డు సభ్యులు బూడిద శేఖర్, ఎలగందుల సైదులు, గట్టు విశాల్, కూరెల్ల అనిల్, రాగటి మత్స్యగిరి గౌడ్,మల్గ బీరయ్య, కల్వల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నేతాజీ యువజన మండలి భవనం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు దొంతరబోయిన మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండె గాని కిరణ్ కుమార్,గడ్డం సతీష్,యాస కిరణ్ రెడ్డి,గడ్డం నరేష్,నాతి మనోజ్, గట్టు విశాల్ నాతి మల్లికార్జున్,వినయ్, మధు, అభినయ్, మణికంఠ, భరత్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన: కళ్లెం నరసింహా

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీలో కళ్లెం నరసింహా బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు ఆధ్వర్యంలోఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల నాయకులు శిరీషలా లింగస్వామి శిరీషాల మహేష్ కళ్లెం వెంకటేష్ శిరీషాల నరసింహా సల్ల రామచంద్రం చల్ల నరసింహా కళ్లెం భాష శిరీషాల మహేష్ కళ్లెం అశోక్ శిరీషాల విష్ణు శిరీషల సాయి మహిళలు శిరీషాల లక్ష్మమ్మ కళ్లెం యాదమ్మ కడమంచి ముత్తమ్మ కళ్లెం ఎల్లమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

## నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ.. హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భక్తిశ్రద్ధలు... ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది.

**కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన...**

ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.



**శుభం భూయాత్ - రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ..**

కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ఘనంగా డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు


**బిజెపి మోత్కూర్ మండల పార్టీ ఆధ్వర్యంలో..**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** ప్రపంచ మేధావి న్యాయ కోవిదుడు భారత రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు, దత్తప్పగూడెం గ్రామాలలో బిజెపి మోత్కూర్ మండల్ పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్మరిచుకుంటూ అయన విగ్రహనికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు.అనంతరం గ్రామ సిబ్బందికి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రాంచంద్రాయ్య, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు బిమిడి



తిరుమలరెడ్డి,ఉపఅధ్యక్షులు గుంటి సతీష్, ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్,బండ నర్సింహా, నాయిని ఉపేందర్, కందికట్ల అజయ్, ముక్కాముల గణేష్, మచ్చగిరి,అలెందేరు,పుల్లయ్య, శేఖర్, శ్రీకాంత్,గ్రామ ప్రజలు, యువత,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చౌటుప్పల్,ఏప్రిల్ 14, క్రైమ్ మిర్రర్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని చౌటుప్పల్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, పాలక మండలి సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు వెలకట్టలేనివని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి, అణగారిన,తాడిత, పీడిత వర్గాల వారికి, వెన్నంటి ఉండే దేవుడని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారు ఇచ్చిన ఈ రాజ్యాంగ ఫలాలను అందుకుంటూ లబ్ధి పొందుతున్న మనము , మన ముందు తరాలు కూడా వారి చూపిన బాటలో నడవాలని, ఇదే మనం వారికిచ్చే ఘనమైన, అసలైన నివాళి అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి.శ్రీధర్ రెడ్డి, వార్డుల కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి ,పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, ఊదరి యాదయ్య, కొయ్యాడ శేఖర్, దేప రమ్య రాజు, బత్తుల జయమ్మ దాసు, గడ్డం ఇందిర రాజరత్నం, చింతల ఉమామహేశ్వరి సాయిలు,బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, నాయకులు ఉడుగు రమేష్, ఆలే చిరంజీవి మున్సిపల్ సిబ్బంది, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ ఆగ్రహం



## సింగారంలో ఘనంగా డా,, బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామంలో ఎమ్మార్పియస్,యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆకలి అవమానాలు ఎదుర్కొని ప్రపంచమే గర్వించే మేధావిగా అంబెద్కర్ ఎదిగరని ఆయన స్ఫూర్తితో సమాజం ముందుకు నడవాలని సమ సమాజ స్థాపనకు అందరు ఏకం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్రనాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,స్థానిక సర్పంచ్ పన్నాల వనజ సత్తిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి తడసిన మల్లారెడ్డి,ఎంఎస్పీ మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ, సీనియర్ నాయకులు ఇసాక్, మాజీ సర్పంచ్ జామ యాదయ్య,పర్శరాములు, మందుల కృష్ణం రాజు,అమర్, మహిపాల్, ఎం కృష్ణ స్వామి, దాసరి చంద్రమౌళి, అంబటి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డా, బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామం మంగళవారం రోజున డా, బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్, పాలకవర్గం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ చంద్రబాబు,ఎస్సైఎస్ఓ అనీల్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, దళిత పీడిత బహుజన వర్గాల స్వేచ్ఛ కోసం వారు రచించిన రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి, నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్లు,అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐలాపూర్ గ్రామంలో హైడ్రా చేపట్టిన కూల్చివేతల చర్యలను, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… బీఆర్ఎస్ యువ నాయకుడు మాణిక్ యాదవ్‌కు చెందిన పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ భూమి పేరుతో అక్రమంగా కూల్చివేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఆ స్థలం 1954 నుంచి వారి పూర్వీకుల సొంతమని, భూ భారతి పోర్టల్ సహా అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని విమర్శించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకుంటున్నారని ఆరోపించారు. మాణిక్ యాదవ్ కారును ధ్వంసం చేయడం, సిద్ధు అనే వ్యక్తి జీవనాధారం అయిన ఆర్ఓ ప్లాంట్‌ను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదే సర్వే నంబర్‌లోని కొన్ని నిర్మాణాలను వదిలిపెట్టడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని చూపుతోందని విమర్శించారు. అక్కడ నివసిస్తున్న కిరాయిదారులకు తమ సామగ్రిని బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా హఠాత్తుగా కూల్చివేతలు చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఇళ్లను లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారని, ఇప్పటికే మందగమనం లో ఉన్న రియల్ ఎస్టేట్ రంగంపై దీని ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. నిజమైన ప్రభుత్వ భూములను గుర్తించి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, నర్సింహ, అప్పల భాస్కర్, మాజీ సర్పంచ్ రాజు, అమీన్పూర్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, బిజిలిపురం రాజు, పెద్ద రాజు, శివ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## అంబేద్కర్ ఆశయాలు కమ్యూనిస్టుల లక్ష్యాలు ఒకటే: కె. రాజయ్య

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14:** పటాన్‌చెరు లోని శ్రామిక భవన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు, కమ్యూనిస్టుల లక్ష్యాలు ఒకటేనని పేర్కొన్నారు. కుల వివక్షత నిర్మూలన, సమానత్వం, భూమి, పరిశ్రమల జాతీయికరణ వంటి అంశాల్లో ఇద్దరి ఆలోచనలు ఒకే దిశగా ఉన్నాయని అన్నారు. కమ్యూనిస్టులు కుల వివక్షత రహిత సమాజం కోసం అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నారని, అంబేద్కర్ ఆశయాల సాధనలో నిజమైన పోరాట యోధులు కమ్యూనిస్టులేనని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో సైకిల్ యాత్రలు, సదస్సులు, దేవాలయ ప్రవేశాలు, రెండు గ్లాసుల వ్యవస్థ నిర్మూలన వంటి పోరాటాలను గుర్తు చేశారు. రాజ్యాంగానికి ప్రస్తుతం ప్రమాదం పొంచి ఉందని, దానిని సవరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగం లేకుంటే ప్రజలకు హక్కులు ఉండవని, అందువల్ల దానిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. మనుధర్మ శాస్త్రాన్ని తిరిగి తీసుకురావాలని మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షకు మూలం మనుధర్మ శాస్త్రమేనని, అంబేద్కర్ దానిని తగలబెట్టారని గుర్తు చేశారు. ప్రైవేటీకరణ వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటుందని, ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లు కొనసాగాలని, అందుకోసం ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం సెక్యులర్ దేశమని, దాని విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జీవితాన్ని స్మరించుకుంటూ, ఆయన చిన్ననాటి కష్టాలు, కుల వివక్షను ఎదుర్కొన్న పోరాటం, మహిళల హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, వాజిద్ అలీ, సి.ఇ బాబు, జయరాము, చంద్ర కిరణ్ సింగ్, రామకృష్ణ, ప్రేమ్ దాస్, అహ్మద్ లాల్, మూర్తి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ :పాగర్తి సుధాకర్

**క్రైమ్ మిర్రర్ పాలేరు:** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భారతరత్న,భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జన్మదినం సందర్భంగా పైనంపల్లి, చెరువుమాదారం, భైరవునిపల్లి, నేలకొండపల్లి గ్రామాల్లో వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత,సంఘ సంస్కర్త అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు,అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి చేశారనీ,న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని,మొదట్లో న్యాయవాదిగా అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారనీ, భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ,దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని అన్నారు,యువత ప్రతీ ఒక్కరూ బాబా సాహెబ్ గారినీ అడుగు జాడల్లో నడవవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లె బోయిన గోవిందరావు, బాజా రామక్రిష్ణ, మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ,కొడమగుండ్ల స్వామిదాస్, తంగెళ్ళ సతీష్,గెల్లా చక్రపాణి,పిట్టల సూరిబాబు,మూడు రమేష్, కారంగుల వీరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది



# సామాజిక న్యాయానికి అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం : మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి అమలు చేస్తోందని, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా మరియు ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లోనే ప్రాణాలు కోల్పోయిన ఎఎస్ఐ గోవింద్‌కు ఘన నివాళి

- కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ హామీ ప్రమాదంలో మృతి చెందిన ఎఎస్ఐ గోవింద్ అంత్యక్రియలకు ఎస్పీ హాజరు
- కుటుంబ సభ్యులకు పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత పోలీసు శాఖ నుంచి అన్ని బెనిఫిట్స్ అందిస్తామని హామీ
- అజాగ్రత్త డ్రైవింగ్ కారణంగా విషాద ఘటన

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14:** విధి నిర్వహణలో ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎఎస్ఐ గోవింద్‌కు జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అంత్యక్రియలకు హాజరై గోవింద్ మృతదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం గోవింద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గోవింద్‌కు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మానూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ గోవింద్, ఏప్రిల్ 13 రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో పెట్రోలింగ్ డ్యూటీలో ఉన్నారని చెప్పారు. మానూర్ ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో పాయింట్ బుక్ తనిఖీ చేస్తుండగా, అదే సమయంలో పెట్రోలింగ్ వాహన డ్రైవర్ రామరావు పోలీసు బొలేరో వాహనం టీఎస్ 09 పీఏ 1098 ను అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో గోవింద్‌ను ఢీకొట్టినట్లు వివరించారు. తీవ్ర గాయాలపాలైన గోవింద్‌ను వెంటనే నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు



ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ఐలు కోటేశ్వర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రక్తదానం చేసిన నాయకులు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చన్గోము గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున యువకులు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రజక మాట్లాడుతూ రక్తదానం చేయడం నిర్జీవమవ్వుతున్న మనిషికి జీవాన్ని జీవితాన్ని ప్రసాదించడం అని రక్తదానం చేయడం ప్రాణదాతలు అవడం ఎంతో అవసరమని, తల్లి జన్మను మాత్రమే ఇవ్వగలదని రక్తదానం చేయడంవల్ల పునర్జన్మను ఇచ్చిన వారం అవుతామని వారు సూచించారు.



# అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయాంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలోని మహానీయుల విగ్రహాల వద్ద మీర్పేట్ కార్పొరేషన్ క్లస్టర్ వన్ బిజెపి పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు జనరల్ సెక్రెటరీలు ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి ఇంద్రావత్ రవి నాయక్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బడుగు బలహీన వర్గాలు అందరూ రాజ్యాంగ దిశగా అడుగు వేయాలని అప్పుడే అంబేద్కర్ ఆశ నెరవేరూతుందని తెలియ జేశారు.



# అంబేద్కర్ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ముదిరాజ్

**చౌటుప్పల్, ఏప్రిల్ 14,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం,దండు మల్కాపుర్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,వార్డు మెంబర్ సుక్క రవీందర్ ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మీసాల నర్సింహ,వార్డు మెంబర్ పక్కిర్ వంశీధర్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్,ఆంధోల్ మైసమ్మ తల్లి దేవస్థానం ధర్మకర్త బేతాళ నర్సింహ,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త దౌడి లింగస్వామి,మహంకాళీ పృధ్వీ, మీసాల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా

**చౌటుప్పల్, ఏప్రిల్ 14,క్రైమ్ మిర్రర్ :** సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి స్మారక భవనం లో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సంఘసంస్కర్త, న్యాయవాది, ఆర్థికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావిగా ఎదిగి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, అనగారిన వర్గాల సమానత్వం కోసం పోరాడారన్నారు.స్వతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి బి. ఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండారు నరసింహ, 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ, మహమ్మద్ పాషా, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, భావనలపల్లి స్వామి, బొడ్డు రాజు, కలకుంట్ల శివ, బోయ యాదయ్య, పాల్గొన్నారు.



# సామాజిక ఉద్యమాలతోనే దేశానికి భద్రత: మీనంపల్లి కిషన్ రావు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 14:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చదువు తో పాటు సామాజిక ఉద్యమాలు కూడా సమానంగా అవసరమని, అవే భవిష్యత్తులో దేశ భద్రతకు బలమైన పునాది అవుతాయని సామాజిక కార్యకర్త, తుర్కల ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మీనంపల్లి కిషన్ రావు పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, నీలి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో కిషన్ రావు మాట్లాడుతూ... కుల వివక్ష, అంటరానితనం తీవ్రంగా ఉన్న కాలంలోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసి, ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తు తరాలు విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, సామాజిక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తేనే ఆర్థిక అభివృద్ధి, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు ముక్కగల్ల యాదన్న మాట్లాడుతూ... యువత మొబైల్ ఫోన్లకు అతుక్కుపోకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అధిక ఫోన్ వినియోగం వల్ల కాలయాపనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణతో చదివితేనే అంబేద్కర్ లాంటి మహానుభావులుగా ఎదగగలమని అన్నారు. దళిత వాడల్లో ఆర్థిక స్తోమత లేని పిల్లలను గుర్తించి సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేర్చాలని యువతకు పిలుపునిచ్చారు. బహుజన పిల్లలు చదువుకోవడం వల్లనే వారి జీవితాలు మారుతాయని పేర్కొన్నారు. పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల



మధ్యలోనే చదువు ఆపకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లపై కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని యాదన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని యువతకు సూచించారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, బీసీలకు 27 శాతం, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లు ఉండగా, ఓపెన్ కేటగిరీలో ఉన్న వాటిని ఎవరు పొందుతున్నారో ఆలోచించాలని అన్నారు. రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం లేవని పేర్కొంటూ, తప్పుడు ప్రచారాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తాలూకా పెంటేష్ అధ్యక్షత వహించగా, రత్నపురి పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ సిహెచ్ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనంపల్లి సదానందం, చీమల యాదయ్య, మహ్మద్ జబ్బార్, పంచాయతీ వార్డు సభ్యులు తాలూకా మాధవి, తాలూకా సుధాకర్, మచుకురి మల్లమ్మ, చిత్తార్ అశోక్, యువజన సంఘం నాయకులు సిహెచ్ లక్ష్మణ్, ఎర్కల రాజు, టి రాజు, టి నాగేష్, టి ఎల్లదాస్, టి నరేష్, వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

- బాబాసాహెబ్ కు మునుగోడులో ఘన నివాళులు
- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో వేడుకలు
- నివాళులర్పించిన సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్
- బాబాసాహెబ్ ఆశయాలను సాధించాలి

**మునుగోడు ఏప్రిల్ 14 క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..ఈ సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ మాట్లాడారు..భారత రాజ్యాంగ రూపశిల్పి దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి సమసమాజ స్థాపకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తుకు తెచ్చారు..అంబేద్కర్ ఆశయాలను నేటి యువత సాధించాలని సామాజిక న్యాయం ,అంటరానితనం పై చేసిన పోరాటం మరువలేమన్నారు.. భారత రాజ్యాంగ రూపకల్పన ద్వారా



పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన మహాయుడు ఆశయాలు నేటి సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని గుర్తుకు తెచ్చారు, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,ముచ్చపోతుల నరసింహ, గోలి మారయ్య,బొల్లు సైదులు,గోలి రామదాసు, ముచ్చపోతుల శ్రీకాంత్,బెల్లపు శివయ్య,రెడ్డిమల్ల యాదయ్య, పెరుమాళ్ళ ప్రతాప్,,బెల్లపు బాల శివరాజు,శ్రవణ్,రెడ్డిమల్ల వెంకట్,గంగుల చంద్రయ్య,పెరుమాళ్ళ నరసింహ,శిర్గమల్ల రమేష్,కంచర్ల సందీప్,గోలి భాను ప్రకాష్,కట్ట నరసింహ, పెరుమాళ్ళ తిరుపతయ్య, గోలీ శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు ,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కమలానగర్లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కమలానగర్ కాలనీ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద లెజెండ్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్135వ జయంతి ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు మరియు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా బాబాసాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, పలు రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు లెజెండ్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పటాన్‌చెరు ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**అంబేద్కర్ ఆశయాలు యువత కొనసాగించాలని ఎమ్మెల్యే పిలుపు**

**విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు**

**సమాన హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి అమోఘం**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 14:** దేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహంతో పాటు బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో అసమానతలను రూపుమాపి అందరికీ సమాన న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న రాష్ట్రాల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని తెలిపారు. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రుద్రారం శంకర్, వెంకటేష్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, అఫ్జల్, శ్రీరాములు, పృథ్వీరాజ్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచ మేధావి ఆర్థికవేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి 60వ డివిజన్ శ్రీ సాయి కృపా నగర్ కాలనీలో కర్మంఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, బందెల ప్రదీప్ కుమార్, బోజు కృష్ణ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో అనిల్ యాదవ్ జిహెచ్ఎంసి 60వ డివిజన్ లోని పారిశుద్ధ సిబ్బంది, ఎలక్ట్రిషన్స్, వాటర్ మెన్, చెత్త సేకరణ సిబ్బంది చేస్తున్నటువంటి సేవలను గుర్తించి శాలువాలతో సన్మానించి నగదు చిరు కానుకలను అందజేయడం జరిగింది. మౌలిక సదుపాయాల అందించడంలో కిందిస్థాయి సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. అంబేద్కర్ చేసిన భారత రాజ్యాంగ నిర్మాణంలోని కీలక పాత్రను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దోమలపల్లి రాజ్ కుమార్, కాంటెస్టెడ్ కార్పోరేటర్ అబ్బనమోని గోపి యాదవ్, కాలనీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ అధ్యక్షులు బల్వంత్ రెడ్డి, ఆకుల హరీష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు సుందర్ రాజు, సహదేవ్, జక్కుల గోపాల్ యాదవ్, రూప్ కరణ్, బక్కతట్ల కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రక్షణకై పోరాటమే అంబేద్కర్ ఆశయాల కొనసాగింపు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత రాజ్యాంగ రక్షణకై పోరాడటమే అంబేద్కర్ ఆశయాలను కొనసాగింపని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సుంకిశాల సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిపిఎం ఆధ్వర్యంలో సుంకిశాల, దాసిరెడ్డిగూడెం గ్రామాల్లో అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశలను కొనసాగించడం అంటే భారత రాజ్యాంగ రక్షణకై పోరాటమని రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరికీ ఉందన్నారు,అనేక అవమానాలు, అవహేళనలు,స్త్రీలపై హింస,స్త్రీలను రెండవ శ్రేణి పౌరులుగా చూస్తున్న నాటి మనువాద బ్రాహ్మణీయ ఆధిపత్య భావాజాలానికి వ్యతిరేకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితాంతం కృషి చేశాడన్నారు,తాను అనుభవిస్తున్న అవమానాలకు,వివక్షతకు రూపమైన మనువాదాన్ని మట్టు పెట్టకుండా వాటిని రూపుమాపలేమని దృఢమైన సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగపలాలను ప్రజలకు అందించాడన్నారు, రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు,చట్టాలను ఆయన ప్రజలకు అందిస్తే నేటి మనువాద భావాజాలంతో కొనసాగుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు తీవ్రమైన కృషి చేస్తుందన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగ రక్షణకై పోరాడటమే



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు, ఆయన ఆశయాలను కొనసాగించడం అంటే ఆధిపత్యానికి, కులతత్వానికి, మహిళా వివక్షతకు, అవిద్యకు వ్యతిరేకంగా పోరాడ టానికి ముందుకు రావడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, పైళ్ల ఉపేందర్ రెడ్డి,పార్టీ శాఖ కార్యదర్శి ఈర్లపల్లి నరసింహ,సీనియర్ నాయకులు గూడూరు వెంకటరెడ్డి,దాసిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కొమ్ము స్వామి,సుంకిశాల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పైళ్ల సరిత,దేశపాక నవనీత, కాటేపల్లి వనజ,నాయకులు పోలేపల్లి పెద్ద స్వామి,మంగ పాండు,పోలపల్లి ఉప్పలయ్య, కాటేపల్లి వెంకటేశం, ఈర్లపల్లి లక్ష్మమ్మ, నార్కట్పల్లి ఎల్లయ్య, కొండే మల్లయ్య, పోలపల్లి రాములు,కొమ్ము నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళులర్పించిన కడారి కల్పన యాదవ్

**చౌటుప్పల్, ఏప్రిల్ 14,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కదారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాలకు,సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య,2 వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, 6 వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి, 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పిల్ల బుచ్చయ్య



,ఊదరి రంగయ్య,ఎర్ర నరసింహ,బొడ్డు యాదయ్య,పిల్ల శ్రీధర్,ఎర్ర శ్రీకాంత్, తూర్పునూరి నరసింహ, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి రక్షణ కవచం





**-సిర్పంగి స్వామి సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను వలిగొండ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.సభాధ్యక్షులు సిర్పంగి స్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని స్వేచ్ఛ సమానత్వం అనే పునాదులపై ఆధునిక భారతదేశ నిర్మించిన మహనీయుడని అన్నారు,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్,ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు సురకంటి వెంకటరెడ్డి, నిరంజన్ రెడ్డి,గాజుల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శివయ్య,చిలుకూరి సత్తిరెడ్డి,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్,ఎల్లంకి మహేష్,సర్పంచ్ బోడిగే లింగస్వామి, సుక్క శ్రీకాంత్, బ్రహ్మం,కూర శ్రీనివాస్, కొండూరు నీలమ్మ, మత్సరాణి బూడిద మణెమ్మ రామలింగం కొండూరు సత్తయ్య పుష్ప,మెరుగు వెంకటేశం మస్కు నరసింహ రామచంద్రు దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జయశంకర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ చౌరస్తాలో బాబాసాహెబ్ విగ్రహానికి అంబేద్కర్ అభిమానులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహనీయుడి వారసులు మాట్లాడుతూ..ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను వివక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.

# భాజపామండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా భీంరావు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను సాధించాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి రాచకొండ కిష్టయ్య పాక పుల్లయ్య రావుల పద్మారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మందుల లక్ష్మి మండల ఉపాధ్యక్షులు అమరేందర్ నాగరాజు ప్రధాన కార్యదర్శి దయాకర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పల్లెర్ల నరసింహ మైసోళ్ల రామ నర్సు మాజీ ఉపసర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి దంతూరి అరుణ్ రాస వెంకటేశం అంబారిష ఎల్లంకి మురళి పాండు దయ్యాల వెంకటేశం హరికృష్ణ కీర్తి వెంకటేశం కాసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐలాపూర్ భూములను పేదలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలి

- కబ్జాదారులపై, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేదాకా పోరాటం కొనసాగుతుంది
- సిపిఎం నేత కె. రాజయ్య



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 13:** ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేసిన అపార్ట్మెంట్లు, ఫామ్ హౌస్‌లు మరియు ఇతర నిర్మాణాలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కె. రాజయ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐలాపూర్‌లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు ఇండ్ల స్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం మొత్తం 1265 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో 861 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే స్వాధీనం చేసుకోవడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న భూమిని వెంటనే పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని ఆయన కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పటాన్ చెరు ప్రాంతంలో అనేక మంది వలస కార్మికులు సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ భూమి లేదని చెప్పడం, మరోవైపు వందల ఎకరాలు కబ్జాకు గురవుతున్నా నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. పటాన్ చెరు ప్రాంతం మినీ భారతదేశంలా ఉండటంతో అందరికీ ఇళ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలని, బెదిరింపులు చేసి ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే కబ్జాలకు సహకరిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే అవినీతికి పాల్పడటం బాధాకరమని వ్యాఖ్యానించారు. పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించే వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి వివేక్ వెంకటస్వామి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ కుట్టు మిషన్లు అందించామని, ఇంకా అవసరమున్న వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాలను సకాలంలో చెల్లిస్తే మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని పిలుపునిచ్చారు.

**పాఠశాల పనుల పరిశీలన**

అంతకుముందు సోమనపల్లిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను మంత్రి పరిశీలించారు. పనులను వేగవంతం చేసి గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతి గృహాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకల్లో అమరేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ మాల సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులర్పించిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గట్టు బాలకృష్ణ విజయ్, కుమార్, తోట భాను ప్రసాద్, వంగేటి మధుసూదన్ రెడ్డి గిరి, రాజేష్ ఠాకూర్, మనోహర్, అమృత నాయుడు, అరుణ్ జ్యోతి, రాఘవేందర్, పవన్ కుమార్, నాగార్జున బాబు, వినయ్ కుమార్, శంకరయ్య, దార్చ సత్యనారాయణ, మర్రి చంద్రశేఖర్, కొప్పుల శ్రీనివాసరావు, ఎంసీ శేఖర్, గణేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఓయూ జాక్ సరిపల్లి మురళి శ్రావ్య గార్ల సహకారంతో డివిజన్ దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా దారి గుండా వెళ్లే బాటసారి లకు దాహం తీరాలని మజ్జిగ మరియు త్రాగునీరు ఒక్కరోజు చలివేంద్రం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాశమల్ల అనిల్ కుమార్,ఆకారపు యేసు, నల్లగంటి రమేష్, మేకల సాగర్ రెడ్డి, అనపర్తి యాదగిరి,నారపాక అంజి, కురుపాటిశంకర్, బుషిపాక శంకర్, ఇరిగి చరణ్,ఇరిగి శంకర్, ఇరిగి వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ .మల్లేష్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.మల్లేష్ అన్నారు. కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులందరూ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఎం. నాగరాజు, కోశాధికారి బి. ప్రశాంత్, లైబ్రరియన్ డి. శేఖర్, ప్రెస్ సెక్రటరీ రాంగోపాల్, సీనియర్ న్యాయవాదులు చిందం కృష్ణయ్య, బి.అమరేందర్, జే.లక్ష్మీనారాయణ, కే.వెంకటరమణ, మల్లెపల్లి జగన్, లక్ష్మణ్ రాజు, బి. మల్లేష్ యాదవ్, జయంతి కుమార్, ఎముక జంగయ్య, సిహెచ్ శ్రీనివాస్, శివకుమార్, నరేష్, జి.కృష్ణ, వంశీకృష్ణ, కేదారినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని వృద్ధాశ్రమంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ బి.పద్మ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లను, దుస్తులను వారు అందజేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిద్దామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ సిబ్బంది ,వృద్ధులు పాల్గొన్నారు.

# లార్డ్స్ ఒలింపియాడ్ లో అభ్యాసోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు ఈ అభ్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటీ ప్రతిభా పరీక్షలలో రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రాంకులు సాధించి విజయ దుందుభి మ్రోగించారు. భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఈ రాష్ట్ర స్థాయి విద్యార్థులను జ్ఞాపికలతో అభినందించారు. అతిరథ మహారతుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ర్యాంకులు సాధించడం లార్డ్స్ విద్యార్థులకు అలవాటేననీ, ఇంత మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ అభ్యాస్ ఫణి పవన్, లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాళ్ళు రామిడి సంతోష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని, విజేతలను అభినందించారు.